తెలుగు శాఖ
సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల
సుంకేసుల రోడ్డు, కర్నూలు - 518004.
(www.sjcknl.edu.in)
(Affiliated to Rayalaseema University, Kurnool, A.P.)

# వామన జయంతి కార్యక్రమము – 26-09-2023

**భాగవతము** : వ్యాసుడు సంస్కృతములో రచించిన అష్టాదశ పురాణాలలో భాగవతం ఒకటి. భాగవత పురాణాన్ని క్రీ. శ 15వ శతాబ్దంలో బమ్మెర పోతన తెలుగులోనికి అనువదించారు. భగవంతుడు మరియు భగవంతుని భక్తులకు సంబంధించినది భాగవతము. భాగవతం పరంగా శ్రీ మహా విష్ణువు భగవంతుడు. విష్ణువు మరియు విష్ణు భక్తుల కథలు భాగవతములో ఉన్నాయి. శ్రీ మహా విష్ణువు యొక్క 21 అవతార విశేషాలు వివరించబడ్డాయి. ఈ అవతారాలలో విశేషమైనవి దశావతారములు. దశావతారములలో ఐదవ అవతారము వామనవతారము.

**వామనవతారము** : కశ్యప ప్రజాపతికి అధితి, దితి అను ఇద్దరు భార్యలు. అదితి సంతానము దేవతలు,దితి సంతానము రాక్షసులు. ప్రహ్లాదుని కొడుకు విరోచనుడు. విరోచనుని కొడుకు బలిచక్రవర్తి. బలిచక్రవర్తి గొప్ప దాన గుణం గల రాక్షస చక్రవర్తి. రాక్షసుల గురువు శుక్రాచార్యుని సూచనతో బలిచక్రవర్తి "విశ్వజిత్" యాగము చేసి విశేషమైన శక్తులు – ఆయుధాలను పొంది దేవతలపై దండెత్తి ఇంద్రుని పారద్రోలి ముల్లోకాలను పాలిస్తున్నాడు. అప్పుడు దేవతల తల్లి అదితి తన బిడ్డల కష్టాలను చూడలేక కశ్యపుని సూచనతో విష్ణువుని గురించి "పయోభక్షణం"అనే వ్రతం చేసింది. విష్ణువు అనుగ్రహించాడు. కశ్యపునికి, అదితికి సంతానముగా జన్మించి దేవతల కష్టాలు తొలగిస్తానని వరమిచ్చాడు. ఇలా విష్ణువు వామనునిగా అవతరించాడు. వామనుడు బలిచక్రవర్తిని మూడడుగుల నేలను దానమడిగి బలిచక్రవర్తిని పాతాళానికి పంపాడు.

**వామన జయంతి కార్యక్రమము** : సెయింట్ జోసఫ్స్ కళాశాల విద్యార్థులకు భారతీయ సాహిత్యములో భాగవతము యొక్క విశిష్టతను తెలియజేసేందుకు మరియు భాగవతంలోని వామనావతారం యొక్క విశేషాలను వివరించే ఉద్దేశ్యముతో సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యములో 26-09-2023 మంగళవారము ఉదయం 10 గంటలకు సెయింట్ జోసఫ్స్ జూనియర్ కళాశాల సంస్కృత అధ్యాపకులు పంతంగి సునీల్ శర్మ గారితో ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించాము. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. శాంత మేడమ్ గారు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రదాన వక్త సునీల్ శర్మ గారు వామనవతార విశేషాలను ఆద్యంతము అద్భుతంగా వివరించారు. ఈ కార్యక్రమములో ద్వితీయ సంవత్సరము బి. కాం, బి.జెడ్. సి విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగుశాఖ అధ్యక్షులు మరియు అధ్యాపకులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

**<u>కార్యక్రమ ప్రయోజనాలు</u> :**

1. విద్యార్థులు భారతీయ సాహిత్యములో భాగవత పురాణ విశిష్టతను తెలుసుకొన్నారు.
2. పురాణ కాలములోని దేవత – రాక్షసుల వైరం గురించి అవగాహన పొందారు.
3. దేవతలలో శ్రీ మహా విష్ణువు మహిమను తెలుసుకొన్నారు.
4. వామనవతార విశేషాలను తెలుసుకొన్నారు.
5. విద్యార్థులు భాగవత సంబంద విషయాల వల్ల భక్తి బావాలను పొందారు.

**<u>కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలు</u> :**




సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల
సుంకేసుల రోడ్డు, కర్నూలు.
వక్త: శ్రీ సునీల్ శర్మ
అంశం:
వామన జయంతి
తేది: 26-09-2023
తెలుగు శాఖ
తెలుగు శాఖ
27.09.2023 11:05


సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల
వామన జయంతి
తెలుగు శాఖ
తెలుగు శాఖ
27.09.2023 11:09


27.09.2023 11:10


వామన జయంతి
తెలుగు శాఖ
సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల
తెలుగు శాఖ
27.09.2023 11:07